జాతీయ నాయకులకు నివాళులర్పించాలి

కడప అర్బన్ : మహాత్మా గాంధీ జీవన విధానం, ఆయన అనుసరించిన పద్ధతులు ప్రపంచంపై ఎనలేని ప్రభావం చూపాయని, అమృత్ కాల్‌లో లాల్ బహదూర్ శాస్త్రి జీవిత పాఠాలు నేటి భారతీయ ప్రజలకు అవసరమని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ అన్నారు. గురువారం బాలాజీ నగర్ లోని యూత్ హాస్టల్ మీటింగ్ హాల్‌లో జాతీయ నాయకులకు నివాళి, హిందీ దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ భాష అయినా హిందీభాష అందరు మాట్లాడుతూ, కాపాడాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. హిస్టరీ ప్రొఫెసర్ బి.గంగాధర్, వైవీయూ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ పాంమెంట్‌లో ప్రసంగించే అవకాశం కోసం ఇలాంటి కార్యక్రమాలు యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పోటీలకు గంగాధర్, పద్మ, శ్రీవాణి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. కార్యక్ర మంలో ప్రముఖ వక్త సోమల వెంకటేశ్వర్లు, నెహ్రూ యువ కేంద్ర సిబ్బంది, జాతీయ సేవ కార్యకర్తలు రంజిత్, వెంకట సుబ్బయ్య , బాలాజీ పాల్గొన్నారు.

ఎట్టకేలకు ఐఎబి

ఖరీఫ్ ముగింపు దశలో సమావేశం
2.15 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకం
ఆయకట్టుదారుల్లో అయోమయం
నేడు సాగునీటి సలహా మండలి సమావేశం

బ్రహ్మసాగర్ ప్రాజెక్టు

జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం ఎట్టకేలకు ఖరారైంది. శుక్రవారం ఆయా కడప, అన్నమయ్య జిల్లాల కలెక్టరేట్లలో సమావేశాలను నిర్వహించనున్నారు. ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాల్ని అందజేశారు. 2023-24 ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో సాగునీటి సలహా మండలి సమావేశాలు నిర్వహించడంపై చర్చనీయాంశంగా మారింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం, వర్షాభావ పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో మధ్యలో గానీ ఆయా ప్రాజెక్టుల ఆయకట్టు సాగు ఎంత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వల పరిమాణం ఎంత, ఎంత నీటిని, ఎప్పుడు విడుదల చేయాలనే అంశాలపై చర్చించడం సమంజసంగా ఉంటుంది. ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో సమావేశాలు నిర్వహించడంలోని ఉద్దేశమేమిటో తెలియడం లేదు. సమావేశాలు నిర్వహిస్తే ప్రజాప్రయోజనం లభించే అవకాశం ఉంది. సీజన్ ముగింపు దశలో కెసి కెనాల్, బ్రహ్మసాగర్, మైలవరం, వెలిగల్లు రిజర్వాయర్ల పరిధిలోని సుమారు 2.15 లక్షల నుంచి 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిన సమయంలో సమావేశాలు నిర్వహించడంలో అర్థ మేమిటో తెలియడం లేదు.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 15 సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. కెసి కెనాల్, బ్రహ్మసాగర్, మైలవరం, చిత్రావతి, పిబిసి వెలిగల్లు రిజర్వాయర్లు ఆయకట్టు ప్రాణాధారితాలు. చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లు మినహా మిగిలిన ప్రాజెక్టుల ఆయ కట్టుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కెసి కెనాల్, బ్రహ్మసాగర్, మైలవరం, వెలిగల్లు రిజర్వాయర్ల ఆయకట్టు దారులకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు. ఆయా ప్రాజెక్టుల కింద సుమారు రెండు లక్షల ఎకరాలకుపైగా ఆయకట్టు బీళ్లుగా దర్శన మిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఆయకట్టు రైతుల్లో అయోమయం

శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల నుంచి సాగునీరు విడుదలకు నోచని నేపథ్యంలో జిల్లాలోని ఆయకట్టుదారుల్లో అయోమయం నెలకొంది. ప్రభుత్వం ప్రతిఏటా ఆగష్టు మూడో వారంలో 16, 17 తేదీల్లో కెసి కెనాల్ ఆయకట్టు, బ్రహ్మసాగర్ ఆయకట్టు ప్రాంతాలకు సాగునీటిని విడుదల చేయడం తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ మూడోవారం గడుస్తున్నప్పటికీ శ్రీశైలం, తుంగభద్ర జలాశయాల్లో నీటి నిల్వల పరిమాణం పెరగలేదనే కారణంతో సాగునీటిని విడుదల చేయకపోవడం గమనార్హం. ఫలితంగా కెసి కెనాల్ కింద 92 వేల ఎకరాలు, బ్రహ్మసాగర్ కింద 1.05 ఎకరాల్లో 70 వేల ఎకరాలు, మైలవరం కింద 24 వేల ఎకరాలు వెరసి 2.15 లక్షల నుంచి 2.50 లక్షల ఎకరాల ఆయకట్టు బీడుగా దర్శనమిస్తోంది.

కాల్వలకు మరమ్మతులేవీ?

జిల్లాకు కెసి కెనాల్ ఆయకట్టు ప్రాణాధారితం. ప్రతిఏటా చివరి ఆయకట్టుకు నీరందించాలంటే తలకు మించిన భారం గా మారుతోంది. కాల్వల అక్కడక్కడా మరమ్మతులకు గురవడం, లస్కర్ల కొరత తీవ్రంగా వేధిస్తుండడం, ఏపుగా పెరిగిన జమ్ము, ఇతర వ్యర్థాల కారణంగా సాగుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. మైల వరం కుడి, ఎడమ కాల్వలు తరుచుగా మరమ్మతులకు గురవ డం, ఓ కాల్వలో అడవిని తలపించే కంప చెట్లతో కలిసి జమ్ము ఏపుగా పెరగడం పరిపాటిగా మారింది. అన్నమయ్య జిల్లా లోని వెలిగల్లు రిజర్వాయర్ ప్రధానకాల్వలు, డిస్ట్రిబ్యూటరీల సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటుడడం తెలిసిందే. డిస్ట్రి బ్యూటరీలు, ఫీడర్ ఛానళ్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయని కారణంగా చివరి ఆయకట్టు వరకు నీటిని అందించడం సాధ్యం కావడం లేదు. అన్నమయ్య, పింఛా, జలాశయాలు గల్లంతైన నేపథ్యం వంటి సమస్యలతో వ్యవసాయ, నీటి పారుదల శాఖలు కునారిల్లు తుండడం ఆందోళన కలిగిస్తోంది.

ఆసరా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ అశోక్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న అశోక్‌బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

వైఎస్ఆర్ ఆసరా సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ బాబు కోరారు. గురువారం కడప రిమ్స్ ఆస్పత్రిలో ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఆరోగ్యశ్రీ సేవలపై ఆరోగ్య మిత్రులు,టీం లీడర్లతో ఆరోగ్యశ్రీ జిల్లా కో- ఆర్డినేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో ఒపి నుంచి వైద్యం చేయించుకుని ఇంటికి వెళ్లి విశ్రాంతి సమయంలో కూడా వైఎస్ఆర్ ఆసరా ఆదుకుంటుందని తెలిపారు. ఈ విషయాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. ఆస్పత్రికి వైద్యం కోసం వచ్చిన పేదలకు ఆరోగ్య మిత్రులు అండగా ఉండి వారికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందెలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. 3,255 వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారని తెలిపారు. ఆస్పత్రుల్లో ఆరోగ్య మిత్రులు బాస్ అని చెప్పారు. ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే ఎం ప్యానెల్మెంట్ కూడా రద్దు చేస్తామని పేర్కొన్నారు. యాక్సిడెంట్ కేసులో ఆరోగ్యశ్రీ కార్డు లేకపోయినా ఉచిత వైద్యం అందించాలన్నారు. వైద్యం కోసం వెళుతున్న ప్రజలకు వైద్య సేవల గురించి ఆరోగ్య మిత్రులకు తెలియజేయాలని చెప్పారు. ఆరోగ్య మిత్రులు కొన్ని సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరించేందుకు సిఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీలో ఉన్న వ్యాధులకు వైద్యం చేయించుకుంటే సిఎం రిలీఫ్ ఫండ్ రాదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ఆరోగ్య మిత్రులపై ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందించే దిశగా సిఎం జగన్మోహన్ రెడ్డి ఇప్పటికీ 53 వేల పైచిలుకు పోస్టులను వైద్య శాఖలో భర్తీ చేశారని పేర్కొన్నారు.18 వేల కోట్లతో కేన్సర్‌లోని అన్ని వ్యాధులను ఆరోగ్యశ్రీలో చేర్చారని తెలిపారు. రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చే విధంగా సిఎం చర్యలు చేపట్టారని చెప్పారు. ఈ విధానంలో ప్రతి ఒక్కరూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేలా పనిచేయాలని కోరారు. సమావేశంలో వైద్య అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ వడ్డీ భారం ఆపకపోతే
ప్రతిఘటన తప్పదు : సిపిఎం

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రామమోహన్

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ కొనుగోళ్ల వర్కింగ్ క్యాపిటల్ పేరుతో వినియోగదారులపై అదనపు భారం మోపే చర్యలను ఆపాలని సిపిఎం నగర కార్యదర్శి ఎ. రామమోహన్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని పాత బస్టాండ్‌లో ఉన్న సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ట్రూ అప్, ఇంధన సర్దుబాటు ఛార్జీల పేరుతో పెద్ద ఎత్తున భారం వేస్తోందని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ గోరుచుట్టు మీద రోకటి పోటులా విద్యుత్ కొనుగోళ్ల వర్కింగ్ క్యాపిటల్ వడ్డీ పేరుతో అదనపు వసూలు చేసేందుకు విద్యుత్ పంపిణీ సంస్థలు చేసిన సూచనలను అమలు చేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సర్కారు చెల్లించాల్సిన విద్యుత్ బిల్లుల మీద వేసే వడ్డీని కూడా ట్రూ ఆప్ ఛార్జీల పేరుతో ప్రజల నుంచి వసూలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. గృహ వినియోగదారులతో పాటు చిన్న చిన్న పరిశ్రమలు కూడా పెరిగిన విద్యుత్ ఛార్జీలను భరించలేకపోతున్నాయన్నారు. ఫలితంగా ఇప్పటికే చాలా పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణలు వినియోగదారులకు లాభదా యకంగా ఉండాలి కానీ కంపెనీలకు ఉపయోగంగా ఉండకూడదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 18న ఉదయం 10 గంటలకు పాత బస్టాండ్‌లో ఉన్న సిపిఎం కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు పారుక్ హుస్సేన్, ఓబులేసు, మహబూబ్ తార పాల్గొన్నారు.

'స్వయం ఉపాధి'పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప

విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాలైన స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రధానాచార్యులు డాక్టర్.జి.రవీంద్రనాథ్ అన్నారు. గురువారం కళాశాలలో వాణిజ్య శాస్త్ర విద్యార్థులకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ వారిచే స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ నీలయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ప్రధానమంత్రి ఉపాధి కల్పన ద్వారా పరిశ్రమల స్థాపనకు సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను కూడా ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాణిజశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నాగరాజు రెడ్డి, బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం

ప్రజాశక్తి - బద్వేలు

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సిఐ, డివైఎఫ్ఐ నాయకులు

మట్టి గణపతిని ప్రతి ఒక్కరమూ ప్రతిష్ఠించి పర్యావరణానికి హానిక రమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వాడకం నిలువరించాలని అర్బన్ సిఐ పి. యుగంధర్ తెలిపారు. డివైఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన 'మట్టి గణపతిని ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం' పోస్టర్‌ను గురువారం స్థానిక బద్వేల్ అర్బన్ స్టేషన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకూ కాలుష్యం పెరిగిపోతోందనిపేర్కొన్నారు. వినాయక చవితి పండుగను అందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ పోరాటాలు మాత్రమే కాదని, ఇటువంటి అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నామని చెప్పారు. అందరూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె. మస్తాన్ షరీఫ్, గంగనపల్లి నాగార్జున, పట్టణ నాయకులు సురేంద్ర, ఇమ్మానియేలు, యువరాజు, రాయప్ప పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సలావుద్దీన్

ప్రజాశక్తి - కడప అర్బన్

మొక్కలు నాటుతున్న సలావుద్దీన్

రిమ్స్ సమీపంలో ఉన్న మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ మొక్కలు నాటారు. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం భా గంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సలావుద్దీన్ మాట్లాడుతూ ఉర్దూ పాలిటెక్నిక్ కళాశాల రావడం విద్యార్థులకు గొప్ప వరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముఖ్సిత్‌ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు పెరిగి వృక్షంగా మారి మానవాళిని కాపాడతాయన్నారు. స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ మీర్జా విలయత్ అలీ బైగ్, కన్వీనర్ మొహమ్మద్ సికందర్ హుస్సేన్, ఉమర్ ఫారూఖ్, అబ్దుల ఖవ్వి, ఆయాజుద్దీన్, ఫాహిమ్, కిరణ్, యూనిస్ పాల్గొన్నారు.

స్వస్థలానికి చేరిన మహిళ

ప్రజాశక్తి - కడప

సురక్షితంగా స్వస్థలానికి చేరుకున్న గరికపాటి లక్ష్మి

ఎపిఎన్ఆర్‌టిఎస్ డైరెక్టర్ బిహెచ్. ఇలియాస్, వైసిపి కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి , కువైట్ రీజినల్ కో-ఆర్డినేటర్ నాయని మహేష్ రెడ్డి సహకారంతో వెస్ట్ గోదావరి మహిళా గరికపాటి లక్ష్మి గురువారం స్వస్థలానికి సుర క్షితంగా చేరుకున్నారు. జీవనోపాధి కోసం కువైట్ వెళ్లిన లక్ష్మీ అక్కడ పనిచేసే ఇంట్లో కష్టాలు భరించలేక ఇండియన్ ఎంబసిలో ఎపి ఎన్ఆర్‌టిఎస్ సామాజిక కార్యకర్త సి. రెడ్డయ్య రెడ్డి కి తన బాధను చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన వారు ఇండియాకు లక్ష్మీని పంపించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ తమ లాంటి బాధితులు జీవితాంతం ఎపిఎన్ఆర్‌టిఎస్ సంస్థకు రుణపడి ఉంటామని తెలిపారు.

హిందీ భాషాభివృద్ధికి కృషి : ఎల్ఐసి

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న హెచ్ఎం, అతిథిని సన్మానిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్

ప్రజాశక్తి - కడప అర్బన్

పౌరులుగా మన హిందీ భాష ప్రయోగానికి, ప్రచా రానికి, ప్రసారానికి కంకణ బద్ధులమై పని చేయాలని ఎల్ఐసి కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ పిలుపునిచ్చారు. గురు వారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి బీమా పక్షోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసిలో రోజువారి కార్యకలాపాలలో అవకాశం ఉన్న అన్ని సందర్భాల్లో హిందీ భాషను ఉపయోగించాలన్నారు. ఈనెల 14 నుంచి 28 వరకు ఎల్ఐసిలో జరిగే పక్షోత్సవాలు త్రికరణశుద్ధిగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. అధికార భాష అధినియమాల మేరకు సంస్థలో హిందీ భాషా ప్రయోగాన్ని తప్పక అమలు చేస్తున్నామని చెప్పారు. హిందీ పట్ల ప్రేమను, ఆదరణను చూపడం రాజ్యాంగ బాధ్యత అని, దాన్ని ఒక ప్రతిష్టాత్మకమైన ప్రభుత్వ రంగ సంస్థగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పక్షోత్సవాల్లో భాగంగా నిర్వహించే పోటీ లలో విజేతలైన ఉద్యో గులకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవంలో ఉద్యోగుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రారంభ సభలో రీజినల్ మేనేజర్ జి.మధుసూదన్, మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ రావు, పర్సనల్ మేనేజర్ సత్య శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది , లక్ష్మీనారాయణ రెడ్డి, రమేష్ బాబు, జె.రఘు, లీలా లక్ష్మి, సాహెబ్ పీర్ పాల్గొన్నారు.

విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీని తప్పకుండా నేర్చుకోవాలని కె.ఎస్ హిందీ భవన్ వ్యవస్థాపకులు ఫర్వత్తుల్లా పిలుపునిచ్చారు. గురువారం ఆలం ఖాన్ పల్లె జడ్‌పి ఉన్నత పాఠశాలలో కమల్ సాహెబ్ హిందీ స్మారక భవన్ ఆధ్వర్యంలో హిందీ భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మునిరత్నమ్మ, పాఠశాల ఉపాధ్యాయురాలు వనజా రెడ్డి, మహబూబ్ బాషా, చంద్ర మోహన్, ప్రభాకర్, రాజశేఖర్ రెడ్డి, రాజమ్మ, మాధవ పాల్గొన్నారు **కడప:** భాషలు వేరైనా మనమంతా భారతీయులమని, అందరూ అన్నదమ్ముల్లాగా కలసిమెలసి దేశాభివృద్ధికి పాటుపడాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. గురువారం 'హిందీ దివస్' వేడుకలు కడప ప్రభుత్వ పురుషుల కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని బా లుర ఉన్నత పాఠశాలలో హిందీ భాషా దినోత్సవ వేడుకలను హిందీ భాషా పండితుడు జి.జోగారావు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మెర్సీ మాలిని హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె హిందీ భాష గొప్పదనాన్ని విద్యార్థిని, విద్యార్థులకు విషదీ కరించారు. హిందీ భాష దినోత్సవం సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో క్విజ్ కాంపిటీషన్స్, చిత్రలేఖనం, హిందీలో బాల గేయాలు, పాట లకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో, వ్యా యామ ఉపాధ్యాయుడు సు మన్, విద్యార్థులు పాల్గొన్నారు. **బద్వేలు :** విభిన్న భాషల సమహారంగా ఉన్న భారతదేశంలో జాతీయ సమైక్యతకు ప్రతీకగా హిందీ కొనసాగుతోందని చెన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాకాంత్ పేర్కొన్నారు. బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం హిందీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హిందీ భాషోపాధ్యాయులు ఎస్.గౌస్ బాషా, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయ కుమార్, ఉపాధ్యాయులు పి.సుబ్రహ్మణ్యం, టి.పెంచలయ్య, ఆర్.వెంకటసుబ్బయ్య, పి.సుబ్బరాయుడు, ఎస్ వరలక్ష్మి, వై.రామమోహన్ పాల్గొన్నారు. **వేంపల్లె :** విద్యార్థుల్లో పోటీ తత్వం ఉన్నప్పుడే వారిలోని నైపు ణ్యాన్ని బయటికి తెచ్చేందుకు వీలుంటుందని ప్రధానోపాధ్యాయురాలు శివ మునెమ్మ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ దినోత్సవం సందర్భంగా హిందీ దివాస్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయుడు ఆంజనేయులును తోటి ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన చిత్ర లేఖన ప్రదర్శన విద్యార్థులకు ఎంతోగానో ఆకట్టుకుంది. కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు హరినాథ్, లత, పర్వీన్, డ్రాయింగ్ మాస్టర్ వెంకటసురేష్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్, పాఠశాల చైర్మన్ గురుప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** అయ్యవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.గురప్ప మాట్లా డుతూ హిందీ ఆవశ్యకత గురించి విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యా యులు సుశీల హిందీ భాషపై పలు అంశాలకు పోటీలను నిర్వహించి బహు మతులు అందజేశారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయుడు శివారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.భాస్కరరావు, వెంకటరమణ, మహేశ్వర్‌రెడ్డి, రమేష్ బాబు, సుగుణమ్మ పాల్గొన్నారు.

వ్యక్తిగత కక్షతోనే చంద్రబాబు అరెస్టు : మాజీ ఎమ్మెల్సీ



పులివెందుల : మీడియాతో మాట్లాడుతున్న బిటెక్ రవి

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

వ్యక్తిగత కక్షతోనే జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేయించారని మాజీ ఎమ్మెల్సీ, బిటెక్ రవి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బాబుకు మేమున్నాము అంటూ టిడిపి నాయకులు పులివెందుల పట్టణంలోని కార్యాలయం వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్య మంత్రి పదవి చేపట్టిన వారు రాగద్వే షాలుగాతీతంగా ప్రజలకు పరిపాలన అందించాలని అలాకాకుండా ప్రభుత్వం వచ్చిందని ప్రతిపక్షాలపై కక్ష కట్టి వారిని అరెస్టు చేయించడం వీళ్లకు పరిపాటైందన్నారు. రిలే దీక్షల్లో సింహాద్రిపురం మండలం నాయకులు ముసంరెడ్డిపల్లె రఘునాథ్‌రెడ్డి, జోగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తుగుట్ల రాఘవరెడ్డి, పులివెందుల మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, భాస్కర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, అక్కులగారి విజయ్ కుమార్‌రెడ్డి, మైసూరారెడ్డి పాల్గొన్నారు. **కడప అర్బన్ :** చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నగరంలోని చిన్నచౌక్ ప్రధాన రోడ్డు వద్ద ఆ పార్టీ నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు, ద్వారక, నాగేశ్వరరావు, నాగరాజు, సునీత, పార్వతి, రామలక్ష్మమ్మ, కళావతి, స్వర్ణ, సజుమ, రాఘవ నిరాహార దీక్షలను చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, నాయకులు సానపురెడ్డి రవి శంకర్‌రెడ్డి. కిరణ్, అంజి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పాతబస్టాండ్‌లో రెండో రోజు రిలే దీక్షలు నిర్వహించారు. దీక్షలో కొండాపురం మండలం నాయకులు సత్యనారాయణరెడ్డి, రామిరెడ్డి, శంకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, నాగేష్, రామ ప్రసాద్‌రెడ్డి, రంగారెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు. సాయంత్రం మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమించారు. **చాపాడు :** ప్రభుత్వ అసమర్థతను ప్రజలకు తెలిపే బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందని టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మల్లెల లక్ష్మీ ప్రసన్న తెలిపారు. మైదుకూరులో టిడిపి నాయకులు తలపెట్టిన 2వ రోజు రిలే నిరాహార దీక్షలో చాపాడు మండల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, బిసి నాయకులు మేకల బాబు, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, నాయకులు వైవి సుబ్బారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్, నాగరాజు, నారాయణ, నారపురెడ్డి, వెంకట రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరులోని ధర్నా చౌక్ వద్ద మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు బాలుడు, తలారి పుల్లయ్య, ఎర్రన్న, రామచంద్రారెడ్డి, వుండేల నారాయణరెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **ఖాజీపేట :** చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టడం కక్ష సాధింపు చర్య అని టిడిపి రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఆర్.వి.సుబ్బారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రికి వెళ్లి లోకేష్‌కు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యకులు కొత్తపు మునిరెడ్డి, నాయకులు రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ జహంగీర్‌బాషా

భుజం మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

- ప్రముఖ కీళ్ల మార్పిడి సర్జన్ డాక్టర్ జహంగీర్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని జెబి ఆస్పత్రలో విజయవంతంగా భుజం మార్పిడి శస్త్ర చరిత్ర నిర్వహించారు. పులివెందుల మండలం గొల్లల గూడూరుకు చెందిన సి. అమ్మణ్ణి అనే వృద్ధురాలికి ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావడం పట్ల ఆమె కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జెబి ఆస్పత్రిలో గురువారం జెబి హాస్పిటల్ చైర్మన్, ప్రముఖ కీళమార్పిడి, కీ హెూల్ సర్జన్ డాక్టర్ ఎస్. జహంగీర్ బాషా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పులివెందుల ప్రాంతానికి అమ్మణ్ణికి కుడి భుజం అరిగి రోజు వారి పనులు చేయలేపోయేదన్నారు. తీవ్రమైన భుజం నొప్పితో బాధపడేదన్నారు. కొన్ని ఏళ్లుగా వీరు పలు ప్రాంతాలు, వివిధ ఆసుపత్రులు తిరిగి చివరగా తమ ఆస్పత్రిని సంప్రదించారన్నారు. వారికి భుజం మార్పిడి ఆపరేషన్ చేయించుకోవాలన్న సలహా మేరకు తనను సంప్రదించారన్నారు. అమ్మణ్ణిని పరీక్షించిన అనంతరం క్లిష్టమైన భుజం సర్జరీని జెబి హాస్పిటల్లో విజయవంతంగా నిర్వహించామన్నారు. భుజం మార్పిడి సర్జరీని నొప్పి లేకుండా నిర్వహించి, భుజం కదలికల్ని తెప్పించామన్నారు. ఇలాంటి శస్త్రచికిత్సలు ప్రస్తుతం కార్పొరేట్ నగరాలలో మాత్రమే నిర్వహిస్తున్నారన్నారు. నగరంలోని తమ ఆస్పత్రిలో ఎన్నో క్లిష్టమైన, అరుదైన అనేక సర్జరీలు చేస్తున్నట్లు వివరించారు. రాయలసీమ ప్రాంత ప్రజానీకం వ్యవ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం జెబి ఆస్పత్రి డైరెక్టర్, ప్రముఖ అనస్థీషియా స్పెషలిస్ట్ డాక్టర్. ఎ.జయభారతిరెడ్డి మాట్లాడుతూ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్‌లు, అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని చెప్పారు. ఆధునిక ల్యామినార్ ఎయిర్ ఫ్లో ఆపరేషన్ థియేటర్‌లు, ప్రపంచస్థాయి వసతి సౌకర్యాలు ఉన్నాయని రాయలసీమ ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అమ్మణ్ణి మాట్లాడుతూ తనకు ఆపరేషన్ విజయవంతం కావడం పట్ల డాక్టర్ జహంగీర్ బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో డాక్టర్ ఉబేదుల్లా డాక్టర్ వెంకటేశ్వర్లు, పిఆర్‌ఓ, ఎం. ఓబయ్య, అమ్మణ్ణి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన ఎస్‌పిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - కడప



ఎస్‌పికి బొకే అందజేస్తున్న నాయకులు

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌పి సిద్ధార్థ కౌశల్ ను గురువారం ఎఐసిసి సభ్యులు బండి జకరయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరి ప్రసాద్ గౌడ్, మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై, శాంతి భద్రతలపై పనిచేయాలని కోరారు. పేదలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలని లౌకిక వాదాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు ఉద్యమాల పట్ల కఠినంగా వ్యవహరించకుండా సహకరించాలని కోరారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్

మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని పశుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ పి.సుబ్బారాయుడు పిలుపు నిచ్చారు. ప్రొద్దుటూరు ప్రెస్‌క్లబ్‌లో విలేక రులతో మాట్లాడుతూ జాయింట్ ఫర్ డెవల ప్మెంట్ వ్యవస్థాపకులు జేడీ లక్ష్మీ నారాయణ ఆదేశా నుసారం తమ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ప్రతి సంవ త్సరంలాగే ఈ ఏడాది కూడా పట్టణంలోని టిబి రోడ్డు విజయ్‌కుమార్ హాలు వద్ద 17వ తేదీ సాయంత్రం వేయి మట్టి విగ్రహాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పర్యావరణ కాలుష్య నివారణంలో ప్రతి ఒక్కరూ భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుర్రప్ప, శివాజీ పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల చేస్తున్న ట్రస్ట్ అధ్యక్షులు సుబ్బారాయుడు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

దువ్వూరు : ఈనెల 18న వినాయక చవితి పండుగ సందర్భంగా విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఉత్సవ కమిటీ వారు పూర్తి వివరాలతో అనుమతి తీసుకోవాలన్నారు. నిబంధలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

16న వరి ధాన్యానికి వేలం పాట

ప్రజాశక్తి - చాపాడు

గ్రామీణ విత్తన ఉత్పత్తి పథకం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉంచి మిగిలిన ఎన్‌డిఎల్‌ఆర్-7 రకం వరి ధాన్యాన్ని శనివారం బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎఒ మ్యాగీ తెలిపారు. ఆసక్తిగల వ్యాపారులు, రైతులు చాపాడు రైతు భరోసా కేంద్రంలో నిర్వమించే బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. 83 క్వింటాళ్లు అందు బాటులో ఉన్నాయన్నారు. క్వింటాల్ ధర రూ.3,333గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఉన్నతాధికారుల నిబంధనల మేరకు కట్టుబడి ఉండాల్సి ఉంటుందన్నారు.

అడ్డుకోవడంతో వెనుదిరిగిన ఇసుక టిప్పర్లు

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పాపాఘ్ని నదిలో అక్రమంగా ఇసుకను తరలించేందుకు వచ్చిన టిప్పర్లను గురువారం రైతులు, ప్రజలు అడ్డుకోవడంతో అవి వెనుదిరిగాయి. నదిలో ఇసుక తరలించేందుకు టిప్పర్లు వెళ్లిన విషయం తెలుసుకున్న ఆ ప్రాంత రైతులు అడ్డుకుని డ్రైవర్లను నిలదీశారు. జెసిబితోపాటు టిప్పర్లు ఇసుక తవ్వకాలు చేయకుండా వెనుదిరిగి వెళ్లాయి. ఎవరూలేని సమయంలో రాత్రి పూట జెసిబితో ఇసుక తవ్వకాలు చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. అనుమతుల్లేకపోయినా ఇష్టారాజ్యంగా టిప్పర్లతో ఇసుకను రవాణా చేస్తున్నారు. ప్రజల్లో కొద్ది మేరకు చైతన్యం రావడంతో ఇసుక కోసం వచ్చిన టిప్పర్లను అడ్డుకొని వెనక్కి పంపారు.

నూతన పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని బి.కొత్తపల్లి గ్రామ సచివాలయ కార్యాలయంలో గురువారం నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన వృద్ధాప్య, వితంతు పింఛన్లను సచివాలయ కన్వీనర్ జి.నాగిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అంది స్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా ప్రతి ఒక్కరూ వైసిపికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి టి.నరసింహారావు, గ్రామ సంక్షేమ కార్యదర్శి లక్ష్మీనారాయణ, డిజిటల్ అసిస్టెంట్ సి.సుబ్బారెడ్డి, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

కొత్త పింఛను అందిస్తున్న జి.నాగిరెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని 20 వార్డుల్లో నూతనంగా మంజూరైన 113 పింఛన్లను ఆయా లబ్ధిదారులకు నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ పగడాల జగన్నాథ్ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పింఛన్లు మంజూరుచేసిందన్నారు. ఈ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి అని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న చైర్మన్, కమిషనర్

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి - చక్రాయపేట

ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అవలంబిస్తే మంచి దిగుబడితోపాటు లాభదాయకమని జిల్లా అడిషనల్ డిపిఎం వసంతకుమారి తెలిపారు. మండలంలోని కుప్పం పంచాయతీ వడ్డెపల్లి గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవ సాయ రైతు నాగమణికి చెందిన పొలం 0.50 ఎకరాలో కరువు నియంత్రణ చేయడానికి డిపిఎం మోడల్ వేశారు. దీన్ని వసంతకుమారి, ఎపిఎం ఆంజనేయులు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ మండల ఇన్‌ఛార్జి ప్రతాప్, రైతులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగు పద్ధతిని పరిశీలిస్తున్న అధికారులు

ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలో వినాయక చవితి పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని తమశీల్దార్ సుభాని తెలిపారు. గురువారం పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, విద్యుత్‌శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామ రెవిన్యూ అధికారులు వారి సచివాలయం పరిధిలో ప్రజలకు తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించారు. కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్, సిబ్బంది, విఆర్ఒలు, ప్రజలు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** వినాయక విగ్రహాలు ప్రతిష్టించి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు తప్పనిసరిగా ముందస్తు పోలీసు అనుమతి పొంది, నియమ నిబంధనలను పాటించాలని ట్రాఫిక్, టూ టౌన్ సిఐలు యుగంధర్, ఇబ్రహీం పేర్కొన్నారు. గురువారం స్థానిక టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండుగ రోజు నుండి నిమజ్జనం వరకు జరిగే కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. అన్ని స్టేషన్ల సిఐలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ట్రాఫిక్ సిఐ యుగంధర్

వేధిస్తున్న ట్రాఫిక్ సమస్య

- రోడ్లపై వెళ్లాలంటే భయం.. భయం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గమైన పులివెందులలో ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. అమ్మో ఇదేం ట్రాఫిక్ అని జనం బెంబేలెత్తుతున్నారు. రోడ్లపై వెళ్లాలంటే హడలిపోతున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళిక లేకుండా ఆర్‌టిసి వాహనాలు నడుపుతూ ఎక్కడ పడితే అక్కడ ఆపడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని వాపోతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ మార్చడం వల్ల బస్సులు మెయిన్ బజార్ మీదుగా వెళ్లడంతో విపరీతమైన రద్దీ పెరుగుతోంది. ఈ పరిస్థితుల్లో వాహనాలను మళ్లించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే పోలీసులు ఆ దిశగా అడుగులు లేకపోవడం వల్లే ట్రాఫిక్ సమస్య మరింత పెరుగుతుందని చెప్పవచ్చు. ప్రజలు తమ అవసరాల కోసం దుకాణాల ముందర వాహనాలు నిలుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో వారికి తెలియకుండానే వాహనదారులకు జరిమానాలు విధిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే పాత బస్టాండ్ వద్ద వాహనాలు రోడ్డుపై ఆపడం వల్ల ఇక్కడ కూడా ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం దీనిపై ప్రణాళికలు ఏర్పాటు చేసి నిర్దిష్ట దారిలో ఫలానా వాహనాలు వెళ్లాలనే నిబంధనలు పెడితే తప్ప సమస్య పరిష్కారం కాదని పలువురు పేర్కొంటున్నారు.

అవగాహన కల్పించడంలో విఫలం

ట్రాఫిక్ సమస్యలపై దుకాణదారులు, వాహనదారులకు అవగాహన కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు అధికారులు వాహనదాలను ఆపి వాహన పత్రాలు లేని వారిపై జరిమానా విధిస్తున్నారు. వారికి అవగాహన కల్పించడంలో చొరవ చూపడంలేదనే విమర్శలున్నాయి.

ట్రాఫిక్‌తో నిలిచిపోయిన వాహనాలు

వాహన పార్కింగ్‌లు ఏర్పాటు చేయాలి

పులివెందుల పట్టణంలోని మెయిన్ బజార్ ప్రాంతం జనాలు, వాహనాలతో రద్దీగా ఉంటుంది. ఏ వస్తువు కావాలన్నా ఈ బజార్‌కు వెళ్లాలి. ఇంత రద్దీగా ఉన్న బజారులో వాహన పార్కింగ్ మాత్రం లేదు. వాహనాలను మాత్రం దుకాణాల ముందు ఆపాల్సి వస్తోంది. ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతోందని చెప్పవచ్చు. పార్కింగ్ ఏర్పాటు చేస్తే ఈ సమస్యను కొంతవరకు పరిష్కారం చేయవచ్చు. ఆ దిశగా అధికారులు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నేడు 'జగనన్నకు చెబుదాం' : ఎమ్మెల్యే

'జగనన్నకు చెబుదాం' ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

ప్రజాశక్తి - చాపాడు

గ్రామాల్లో నెలకొని ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మైదుకూరులో జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, బద్వేలు ఆర్‌డిఒ ఆకుల వెంకటరమణ తెలిపారు. మైదుకూరు ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో గురువారం కార్యక్రమ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏవైనా సమస్య ఉన్నవారు అర్జీ రూపంలో రాసుకుని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అధికారులకు సమర్పించాలన్నారు. సచివాలయాన్ని యూనిట్‌గా చేసి అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. అవకాశం ఉన్న కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేస్తామన్నారు. మిగిలినవి ఉన్నతాధికారులు విచారించి పరిష్కరిస్తారన్నారు. గతంలో అర్జీదారులు సమస్యపై వచ్చి ఉంటే దానిని పరిగణలోకి తీసుకుంటామన్నారు. సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని పరిష్కారం పొందాలని వారు కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ అనురాధ, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైస్ ఎంపిపి రఘురామిరెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

దారితప్పిన సూచిక బోర్డు.. పట్టని అధికారులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

బైపాస్ రోడ్డులోని జమ్మలమడుగు, పెద్దపసుపల సూచిక బోర్డు దారుల మార్పు తప్పుగా ఏర్పడ్డాయని, వాటిని అధికారులు మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. గురువారం పెద్ద పసుపల రోడ్డును డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ చాలా రోజులుగా జమ్మలమడుగు నుండి పెద్దపసుపల గ్రామానికి వెళ్లే దారి చూపే సూచిక బోర్డు బైపాస్‌లో ఉందని, ఆ రోడ్డు బైపాస్ కాబట్టి ప్రజలు కర్నూల్, తాడిపత్రి, నంద్యాల, అనంతపురం నుంచి వచ్చే వాళ్ళు, వెళ్లే వాళ్లు ఉంటారన్నారు. జమ్మలమడుగు పట్టణంలోకి రావాలన్న, పెద్దపసుపల గ్రామానికి వెళ్ళాలన్న కొత్త వ్యక్తులు తప్పుగా వెళ్లి ఇబ్బందులు పడుతున్నారన్నారు. చుట్టుపక్కల ప్రజలను అడుగగా చాలా రోజులు నుంచి బోర్డు అలాగే ఉందని చెబుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సూచిక బోర్డులో తప్పులను సరిదిద్దాలని వారు కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తులసీశ్వర్ యాదవ్, జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, పట్టణ నాయకుడు మహేష్ పాల్గొన్నారు.

తప్పుడు సూచిక బోర్డు వద్ద డివైఎఫ్ఐ నాయకులు

ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలి

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

కేంద్రంలో మతోన్మాద మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జమ్మలమడుగు ఇన్‌ఛార్జి బెల్లం మనోహర్ తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధిక ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలిస్తూ పేద ప్రజలపై పన్నులు భారాన్ని మోపుతున్నాయన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. ఈ విధానాలను రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ వాటిని అత్యుత్సాహంతో అమలు చేస్తోందన్నారు. ఈ భారాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఎం నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టిందన్నారు. మతోన్మాద మోడీ ప్రభత్వానికి అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ల, బడా పెట్టుబడిదారుల ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల కష్టాలు పట్టడంలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ, పార్టీ సభ్యులు దాసు, వినయ్, సిఐటియు నాయకులు ప్రసాద్‌రెడ్డి, నరేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

హామీని అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్స్‌ను పర్మనెంట్ చేస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 40 వేల మంది మున్సిపల్ కార్మికులు 123 మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పోరేషన్లు, నగర పంచాయితీలలో పని చేస్తున్నారని తెలిపారు. వీరికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పనికితగ్గ వేతనం చెల్లించడం లేదన్నారు. గతంలో అనేక తీర్పుల్లో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు టైంస్కేల్ అమలు చేయాలని హైకోర్టు ఆదేశాలిచ్చినా నేటికీ అమలు కావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వారం రోజులలోపే సిపిఎస్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు దాటినా ఆ హామీ నేటికీ నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు లక్ష్మీదేవి, సిఐటియు అనుబంధం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి నాగన్న, శేఖర్, కోశాధికారి శివ, పారిశుధ్య కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి - ప్రొద్దటూరు

ముఖ్యమంత్రి జగన్ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 30 నుండి అక్టోబర్ 27వ తేదీ వరకు అమలు చేస్తున్నారని, దీన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లు, అడ్మిన్లు ప్రతి ఇంటిని సర్వే చేసి, వారి ఆరోగ్య వివరాలు సేకరించాలన్నారు. ఆరోగ్య వివరాలు పరిశీలించి ఎఎన్ఎంలు వైద్యులకు తెలుపుతారన్నారు. అనంతరం వైద్య సేవలు అందిస్తారన్నారు. ఎమర్జెన్సీ సమయంలో అంబులెన్స్ అందుబాటులో ఉంటుందన్నారు. 108కాల్ సెంటర్‌ను కూడా ఉపయోగించుకోవచ్చన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేస్తామన్నారు. అనంతరం ఆరోగ్యశ్రీ బ్రోచర్‌ను విడుదల చేశారు.

చంద్రబాబుకు పవన్ జేజేలు పలకడం సిగ్గుచేటు

వేంపల్లె : జైల్లో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుకు జనసేన అధ్యక్షుడు పవన్ జేజేలు కొట్టడం సిగ్గుచేటని హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరప్షన్ కింగ్ చంద్రబాబుతో ప్యాకేజీ కింగ్ పవన్ చేతులు కలపడంతో జనసేనకులు మోసపోయినట్లు చెప్పారు. పవన్ కళ్యాణ్‌ను జనసేనకులు నిలదీయాలని కోరారు. జనసేన పార్టీని ఏర్పాటు చేసి కార్యకర్తలను మోసం చేసే బదులు టిడిపిలో చేరి భజన చేయవచ్చు కదా అని ప్రశ్నించారు. 2024లో ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ అండతో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: KADAPA
O.S.No. 1254/ 2022

P.Venkata Maheswara Reddy, S/o P.V.Rami Reddy, Hindu, Aged 49 years, Business, Residing at D.No.1-366/144, Plot No.50, Banda Nagar, Domalaguda, Hyderabad City. **...Plaintiff**

Vs

Vijay Kumar Babu, S/o Nagabushan Rao, Hindu, aged about 55 years, Business, Residing at D.No. 5/325, Trunk Road, Kadapa City and District. **...Defendants**

NOTICE TO DEFENDANT

ఇందుమూలముగా ప్రతివాది అయిన మీకు పై దావాలో తెలిపిన వాది తెలియజేయడం ఏమనగా మీమీద పైదావాను దాఖలు చేసియున్నారు. సదరు దావా మీ నోటీసుకు గానూ 18.09.2023వ తేదీన వాయిదా వున్నది. కావున మీరు 18.09.2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైన తెలిపిన కోర్టు నందు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల తెలుపుకొనవలెను. లేనిచో రాజశ్రీ కోర్టువారు మీపై పరోక్షముగా తీర్మాణించబడును.

//By Order of the Court//
N. ANURADHA
Advocate for Plaintiff,
Kadapa City.

Before The 1st Addl. Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 98 / 2022

1. Itha Babu alias **Aitha Babu** and 2 others - Claimants

Vs

1. Nimmanapalli Muralimohan Reddy and anothers - Respondents

Notice to 1 st Respondent

Nimmanapalli Murali Mohan Reddy,
S/o **Krishna Reddy,**
H.No. 171A, Kothapet, Near Ramalayam,
Jagadamba Center, Rayachoti,
Kadapa, YSR Kadapa District.

పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే9-10-2023**దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదారోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వై. రమేష్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - దువ్వూరు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి కోరారు. ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో గురువారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వెలుగు అధికారి శ్రీధర్ మాట్లాడుతూ మండలంలో 318 గ్రూపులకు రూ.18 కోట్ల 50 లక్షలు వడ్డీ లేని రుణాలు అందించామన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం 13 సచివాలయాల పరిధిలో ఈనెల 16 తేదీ నుండి జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, జడ్‌పిటిసి కృష్ణయ్య, డిటి అలీఖాన్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి కానాల జయచంద్రారెడ్డి

పంట నమోదు పారదర్శకంగా చేయాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటను పారదర్శకంగా నమోదు చేయాలని కడప భూ సంరక్షణ ఎడిఎ అనిత సిబ్బందికి సూచించారు. మండలంలోని బొందల కుంట, మంగ పట్నం, కోడిగాండ్లపల్లె గ్రామాల్లో క్షేత్రస్థాయిలో జరిగే పంట నమోదు కార్యక్రమాన్ని గురువారం ఎడిఎ, ఎఒ వెంకటకృష్ణారెడ్డి పరిశీలించారు. పంట నమోదు వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసు కోవాలన్నారు. అనంతరం ఖరీఫ్‌లో పంట నమోదు చేసిన రికార్డులను ఆర్బికే, విఆర్ఒల పని తీరును పరిశీలించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

పంట నమోదును పరిశీలిస్తున్న ఎడిఎ అనిత, ఎఒ కృష్ణారెడ్డి

సాగులో ఉన్న ప్రతి పంట నమోదు కావాలి

సింహాద్రిపురం : ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి పంటను నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ఎఒలు ఈశ్వర కవిత, మంజుల పేర్కొన్నారు. చవారిపల్లెలో సాగుచేసి పంట నమోదు చేసిన వేరుశనగ, సోయాబీన్ పంటలకు సంబంధించి పంట నమోదుపై గురువారం సూపర్ చెక్ నిర్వహించారు. ప్రతి రైతు తాము సాగు చేసిన పంటను నమోదు చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎఒ శివమోహన్‌రెడ్డి, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

రేపు మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు మున్సిపాలిటీకి సంబంధించిన నూతన కార్యాలయ భవనాన్ని శనివారం ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి గురువారం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి పాల్గొంటారని తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వార్డు సభ్యులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.

బాబావలి కుటుంబానికి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

గత నెలలో విద్యుదాఘాతంతో మృతి చెందిన వైసిపికి చెందిన బాబావలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మున్సిపల్ వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. గురువారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శివాలయం సమీపంలో ఉన్న బాబావలి నివాసానికి వెళ్లి సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధరరెడ్డి, ఉస్మాన్, నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

క్రీడల్లో బీరం పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట మోడల్ స్కూల్ ఆవరణలో ఎస్‌జిఎఫ్ఐ నిర్వహించిన మండలస్థాయి వివిధ రకాల క్రీడలలో బీరం విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారు. ఈ క్రీడలు వరుసగా కబడ్డీ అండర్-14 బాలుర విభాగంలో 7,8,9 తరగతుల విద్యార్థులు, కబడ్డీ అండర్-17 బాలుర విభాగంలో 8, 9, 10 తరగతుల విద్యార్థులు, త్రో బాల్ అండర్-14 బాలుర విభాగంలో 7,8,9 తరగతుల విద్యార్థులు, త్రో బాల్ అండర్-17 బాలుర విభాగంలో 9,10 తరగతుల విద్యార్థులు, కబడ్డీ అండర్-14 బాలికల విభాగంలో 8,9 తరగతుల విద్యార్థులు, కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో 9,10 తరగతుల విద్యార్థులు, త్రో బాల్ అండర్-14 బాలికల విభాగంలో 8,9 తరగతుల విద్యార్థులు, త్రో బాల్ అండర్-17 బాలికల విభాగంలో 8,9,10 తరగతి విద్యార్థులు, అండర్-14 బాడ్మింటన్ బాలుర విభాగంలో 7,8 తరగతుల విద్యార్థులు, బాడ్మింటన్ అండర్-17 బాలుర విభాగంలో 8,9 విద్యార్థులు బుధవారం జరిగిన పోటీల్లో గెలిచి నియోజకవర్గ స్థాయికి ఎంపికయ్యారు. గురువారం జరిగిన పోటీల్లో కూడా విద్యార్థులు మండల స్థాయిలో గెలిచి నియోజకవర్గస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ వరుస విజయాలను పురస్కరించుకొని స్కూల్ అధినేత బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి విద్యార్థులు విజయానికి చిరునామాగా మారినందుకు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ప్రిన్సిపల్ శ్వేతా, కాలేజీ ప్రిన్సిపల్ హేంచందర్ విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

IN THE COURT OF THE ADDL.SENIOR CIVIL JUDGE, KADAPA
I.A.No. 551/ 2022
O.S.No. 406/ 2013

1. Yarasu Naga Lokeswar Reddy, S/o Late Nageswar Reddy, aged 16 years, Hindu, minor,
2. Yarasu Naga Harshit Reddy, Late Nageswar Reddy, aged 11 years, Hindu, minor,
Both are minors being represented by their mother Yarasu Rama Devi, W/o Late Nageswar Reddy, aged 40 years, Hindu, Widow, residing at D.No.3/43, Patha Kadapa, Kadapa City, Kadapa District.

...Petitioners/Plaintiffs

Vs

7. Shaik. Mahammad Rafik S/o Shaik Khadar Hussain, Muslim, aged about 32 years, resident of D.No.22/437, Gandhi Raod, Proddatur Town, Kadapa District.

...Respondents/Defendants/ Proposed Party No.7

NOTICE TO RESPONDENT NO.7

పై దావాలోని పిటీషనర్స్ మిమ్ములను పై దావాలోని 8వ ప్రతివాదిగా చేర్చమని పై పిటీషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు పిటీషన్‌లో మీ హాజరు నిమిత్తమై వాయిదా 5/10/2023న ఉన్నది. కావునా మీరు ఆ దినము అనగా 5/10/2023న ఉదయం 10.30గం॥లకు పై కోర్టులో స్వయముగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

//By Order of Court//
P.RAJENDRA PRASAD
Advocate for Petitioner